**నేషనల్ సైన్స్‌ఫేర్‌లో ఆర్మూర్ విద్యార్థి ప్రతిభ:**

ఆర్మూర్ రూరల్, జనవరి 17 (ప్రభాత వార్త): ఆర్మూర్‌లోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి దీక్షిత్ 'సౌత్ ఇండియా సైన్స్‌ఫేర్ 2001'లో ప్రథమ బహుమతి సాధించినట్టు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు టి. కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీవరకు జరిగే పాండిచ్చేరి విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నోలాజికల్ మ్యూ జియం బెంగుళూరు వారు సంయుక్తంగా నిర్వహించిన ఫేర్‌లో ప్రథమ స్థానంలో నిలిచాడని చెప్పారు. విండ్‌మిల్ అనే క్రొత్త పరికరాన్ని తయారు చేసి తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ పాల్గొన్న సైన్స్‌ఫేర్‌లో దీక్షిత్ విశేష ప్రతిభ కనబరి చాడని తెలిపారు.

**వార్త**

తేదీ : 18-1-2001.

1/01

**XX TALENT SHOW (31-1-2001)**

Venue: VHS, Armoor

| | | |
|---|---|---|
| Chief Guest | : | **Sri** LAKSHMAN *(Munsif Magistrate, Armoor)* |
| Presided by | : | **Smt. VASUMATHI DEVI SHARMA,** *(Programme Incharge, AIR)* |




***Smt. Vasumathi Devi Sharma,** (Programme Incharge, AIR),*
***Sri** Lakshman (Munsif Magistrate, Armoor),*



***The president, IES, Smt. P. Sujatha felicitating Smt. Vasumathi Devi Sharma,** (Programme Incharge, AIR).*

**నేషనల్ సైన్స్‌ఫేర్‌లో దీక్షిత్‌కు ప్రథమ బహుమతి:**

ఆర్మూర్ జనవరి 17: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్ కు చెందిన ఎస్.ఆర్.కె. దీక్షిత్ అనే విద్యార్థి సౌత్ ఇండియా సైన్స్ ఫేర్-2001లో పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకున్నాడని ఆ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పొన్నమ్మ తెలిపారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్: పాండిచ్చేరి, విశ్వేశ్వరయ్య, ఇండస్ట్రియల్, టెక్నోలజికల్ మ్యూజియం బెంగుళూరు వారు సంయుక్తంగా నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. 'విండ్‌మిల్' అనే కొత్త పరికరాన్ని తయారుచేసి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్న సైన్స్‌ఫేర్‌లో విశేషప్రతిభ కనబర్చాడని చెప్పారు. దీక్షిత్ ప్రతిభను గుర్తించి భారత్ ఎలక్ట్రానిక్స్‌వారు బహుమతి ప్రదానం చేశారని తెలిపారు.

తేదీ: 18-1-2001.

2/01

న్యూస్‌ఫ్లాష్: **విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి**

**మున్సిఫ్ మేజిస్ట్రేట్ లక్ష్మణ్ పిలుపు:**

ఆర్మూర్ జనవరి 31: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆర్మూర్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కె. లక్ష్మణ్ సూచించారు. ఆర్మూర్ మండల మామిడి పల్లి గ్రామంలో విజయ్ హైస్కూల్‌లో బుధవారం సాయంత్రం జరిగిన టాలెంట్‌షో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సమాజం పట్ల బాధ్యత పెంచుకునేందుకు విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కృషిచేయాలన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లల విద్యపట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నారని ఇది ఎంతో మంచి పరిణామమని చెప్పారు. ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం, తల్లి దండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు మేజిస్ట్రేట్ బహు మతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రేడియో కార్యక్రమ ఇన్‌చార్జి వసుమతిదేవి శర్మ, పాఠశాల వ్యవస్థాపకురాలు అమృత లత, ప్రిన్సిపాల్ కవిత, వైస్ ప్రిన్సి పాల్ పున్నమ్మ, ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు సుజాత, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తేదీ 1-2-2001.

4/01

**గ్రామీణ క్రీడల అభివృద్ధికి క్రిభ్‌కో కృషి: చైర్మన్**

జనవరి 19 (ప్రభాతవార్త): దేశంలో గ్రామీణ క్రీడల అభివృద్ధికి క్రిభ్‌కో సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ చంద్రపాల్ సింగ్ అన్నారు. క్రిభ్‌కో సంస్థ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలను దేశవ్యాప్తంగా ప్రతిఏటా నిర్వహిస్తున్నామని తెలిపారు.......... క్రిభ్‌కో కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో............ బాలికల విభాగంలో నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం పొందగా ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానం పొందింది.

**వార్త**

తేదీ: 20-1-2001.

3/01

**విద్యార్థులు సమాజ సేవలో పాలుపంచు కోవాలి:**

ఆర్మూర్ రూరల్, జనవరి 31 (న్యూస్ టుడే): విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ప్రతిభావంతులై సమాజసేవలో పాలుపంచుకోవాలని ఆర్మూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కె. లక్ష్మణ్ అన్నారు. ఆర్మూర్ మండల మామిడి పల్లిలోని హైస్కూల్‌లో బుధవారం సాయంత్రం జరిగిన 20వ టాలెంట్‌షోలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంచాలని అన్నారు. పోటీలలో రాణిం చిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. నిజామాబాద్‌లో ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం ఇన్‌చార్జి వసుమతి దేవి శర్మ పాల్గొన్నారు.

తేదీ 1-2-2001.

5/01




**రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ పరీక్షలకు 13మంది ఇందూరు విద్యార్థులు:**

నిజామాబాద్ స్పోర్ట్స్ 17 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట ప్రవేశానికి జిల్లాస్థాయిలో ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో మూడవ తరగతి, నాలుగవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో జిల్లా నుంచి కేవలం 13 మంది ఎంపిక య్యారు..........ఎంపికైన క్రీడాకా రులు 3వ తరగతికి చెందిన ప్రభూసింగ్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)......... 4వ తరగతి విద్యార్థులు పి. శ్రీనివాస్ రెడ్డి (విజయ్ పబ్లిక్ స్కూల్, ఆర్మూర్) తదితర విద్యార్థులు ఎంపికయ్యారు.......ఎంపికైన బాల బాలికలకు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు మార్చి 10,11 తేదీల్లో లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి తెలిపారు.

**వార్త**

తేదీ 18-2-2001

6/01